ఈనాడు తమిళనాడు
గురువారం 28 మే 2009

# శ్రీరామచంద్రలో ఉచిత దంతవైద్య శిబిరం

**చెన్నై, న్యూస్‌టుడే:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని పోరూరు శ్రీరామచంద్ర దంతవైద్య ఆసుపత్రిలో ఉచిత శిబిరాన్ని ఈ నెల 30న నిర్వహిస్తున్నట్టు ఆసుపత్రి వర్గాలు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. నోటిలో పుండ్లు, ఆహారం తినేటప్పుడు మంట, దవడల వద్ద తెలుపు, ఎరుపు మచ్చలు, నోరు పూర్తిగా తెరవలేని స్థాయిలో ఉన్న వ్యక్తులు ఈ శిబిరంలో ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య పరీక్షలు చేయించుకోవచ్చు. ధూమపానం, పొగాకు నమలడం, వక్కపొడి, పాన్ మసాలా వంటి అలవాట్లకు బానిసైన వారు కూడా వైద్య పరీక్షలు నిర్వహించుకోవచ్చని సూచించారు. ప్రాథమిక రక్తపరీక్ష, బయాప్సీ, దవడల ఎక్స్‌రే వంటి చికిత్సల్లో కొన్నింటిని ఉచితంగాను, మరి కొన్నింటిని స్వల్ప ఫీజుతోను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు డాక్టర్ సదాశివసుబ్రమణ్యాన్ (హెచ్‌ఓడీ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ, శ్రీరామచంద్ర యూనివర్శిటీని, 9840653928 నంబరును సంప్రదించవచ్చని ప్రకటనలో వివరించారు.